

గౌతమీనగర్‌లో బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లితో కంచి మహేందర్

ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం

ఫతేనగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ లో బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరిగాయి. బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాకి కూకట్‌పల్లి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొని గౌతమీనగర్ బూత్ అధ్యక్షుడు రాధేశ్యామ్‌తో కలిసి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాదగిరి, బాలేష్, రఘు, సురేశ్, అశోక్, శివ, గోపాల్, ఉషారాణీ, భేతిరమేష్ పాల్గొన్నారు.

రైల్వేలైన్లు, రోడ్డు పనులు పూర్తి చేయించండి

● ఎంపీ ఈటలను కలిసిన ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రైల్వే లైన్లు.. రోడ్ల పనులను పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్‌లతో కలిసి ఈటల నివాసంలో కలిశారు. అనంతరం నియోజవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు. అల్లాపూర్‌లోని యూసుఫ్‌నగర్ శ్మశానవాటిక నుంచి గాయత్రీనగర్ వరకు రైల్వే అండర్‌పాస్ లైన్, మూసాపేట నుంచి రాజీవ్ గాంధీనగర్ వరకు లింకురోడ్ల పునరుద్ధరణ, గూడ్స్‌షెడ్ రోడ్డు నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ వరకు రైల్వే అండర్‌పాస్‌తో పాటు డ్రైనేజీలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. దానికి రాజేందర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణరావు, ముద్దం నరసింహాయాదవ్, పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీకార్పొరేటర్‌లు బాబురావు, తూము శ్రవణ్, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దిన్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ ఏర్పాటు చేయాలి

అల్లాపూర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగంతో కలిసి ఎంపి ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్ నుంచి యూసుఫ్ నగర్, సఫ్దార్ నగర్ మధ్యలో రైల్వే ట్రాక్ కారణంగా ఇరుగుపొరుగు కాలనీల ప్రజలకు అటునుంచి ఇటు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా రాజీవ్ గాంధీ నగర్ నుంచి బబ్బుగూడలోని గ్లాస్ ఫ్యాక్టరీ ఎంట్రెన్స్ వద్ద కూడా రైల్వే అండర్ పాస్ ఆవశ్యకతను ఎంపీకి వివరించారు. దీనికి ఎంపీ ఈటల సానుకూలంగా స్పందించారని సబీహా బేగం తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అల్లాపూర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గాయత్రీ నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు సూరిబాబు తెలిపారు. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సంయుక్తంగా నిర్వహించనున్న ఈ శిబిరంలో గైనెకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ విభాగాల్లో చేయదగిన ఈసీజీ, టుడీ ఇకో, బీఎండీ, ఎత్తు, బరువు మొదలగు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. గాయత్రీ నగర్ సీనియర్ సిటిజన్ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని, ఆసక్తి గలవారు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలంటూ నిర్వాహకులు సూచించారు.

బోరబండ ఎంఎంటీఎస్‌లో రైళ్ల సమాచారం

అల్లాపూర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైద్రాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కల్గిన ట్రైను సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు అవటం, సమయ సూచికలో మార్పుల కొరకు స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపునకు: ఉదయం 05:57, 06:12, 06:30++, 07:22, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

సాయంత్రం 16:57, 17:42++, 17:57, 18:27, 19:22, 19:15++

రాత్రి 20:22, 20:42++, 29:02, 29:07, 29:42++, 22:12, 22:37, 23:17++

అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా వైపునకు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట): ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41

సాయంత్రం 16:31++, 17:29, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి 20:16++, 29:41, 29:51, 22:29, 23:05++, 23:40

హైదరాబాద్ వైపునకు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)

ఉదయం 07:20, 08:15, 10:05 సాయంత్రం 16:20++, 17:30, 19:10

రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగుడ, అల్వాల్, బోలారం, గుండ్ల పోచంపల్లి, గౌడవల్లి) ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గుడ, సచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)

సాయంత్రం 17:36

పాతవస్తువులు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం



ఇంటిలోని పాతవస్తువులను శానిటేషన్ వింగ్‌కు అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ శానిటేషన్ వింగ్ అవసరం లేని పాతవస్తువులు సేకరించే కార్యక్రమాన్ని శనివారం శిల్ప బృందావన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనవంతుగా పాతబట్టలు, సామాన్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పాతవస్తువుల సేకరణకు అందరు సహకరించి ఇంట్లో నిరూపయోగంగా ఉన్న వస్తువులను అందించాలన్నారు. ఈ వస్తువులు అనంతరం పేదవారికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌నాయక్, పోశెట్టిగౌడ్, ఎస్ఆర్‌పీ నాగేశ్వర్‌నాయక్, ఎస్ఎఫ్ఎ మల్లేశ్, వెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 15, వంకాయ 18, బెండకాయ 40, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 23, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 18, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 15, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ 16, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 18, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉద్యానం.. అధ్వానం

● ఎక్కడికక్కడే విరిగిన ఒపెన్ జిమ్ పరికరాలు
● పట్టించుకోని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు
● నూతన పరికరాలు ఏర్పాటు చేయాలంటున్న కూకట్‌పల్లి వాసులు







నల్లచెరువు పార్కులో పాడైపోయిన ఒపెన్ జిమ్ పరికరాలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉరుకులు.. పరుగుల జీవనంతో నగరవాసులు నిత్యం ఏదో ఒక పనిచేసుకుంటూ గడిపేస్తున్నారు. చిరువ్యాపారాలతో, ప్రైవేట్ జాబ్‌లు చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కాస్త సమయం సేద తీరడం కోసం పార్కులవైపు పరుగెడుతుంటారు. పార్కులో సేదతీరుదామంటే సరైన వసతులు, పరికరాలు ఉండవు. కూకట్‌పల్లి డివిజన్ (121) పరిధిలో నల్లచెరువును ఆనుకుని నాడు అభివృద్ధి చేసిన పార్కు నేడు అందవిహీనంగా కనిపిస్తోంది. కూకట్‌పల్లి పాత గ్రామంలో ఉన్న పార్కుకు ప్రత్యేక స్థానం ఉంది. నల్లచెరువును ఆనుకుని ఉన్న ఈ పార్కులో స్థానికులు ఉదయం.. సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు. పార్కులో ఎక్కడ చూసినా విరిగిన బెంచీలే దర్శనమిస్తుంటాయి. అందులో ఉన్న వాష్‌రూం ఏనాడో పాడైపోయింది. వీటిని పట్టించుకునే వారే కరువైపోయారు. జీహెచ్ఎంసీ అధికారుల నిర్వహణ సరిగా లేకపోవడంతో అక్కడికి వస్తున్న కూకట్‌పల్లి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాడైపోయిన ఓపెన్ జిమ్ పరికరాలు

లక్షల రూపాయలు వెచ్చించి నల్లచెరువు పార్కులో ఒపెన్‌జిమ్‌కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల వరకు పరికరాలు బాగానే ఉన్నా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్వహణ లోపం కారణంగా ఒపెన్ జిమ్ పరికరాలు నేడు పూర్తిగా పాడైపోయి దర్శనమిస్తున్నాయి. పలురకాల పరికరాలు ఎక్కడికక్కడే విరిగిపోయాయి. వ్యాయామ పరికరాలు పూర్తిగా పాడవడంతో స్థానికులు పరికరాలు బాగుచేయాలని కోరుతున్నారు.

నిర్వహణ లోపమే



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో పార్కులను నిర్మించాం. కానీ జీహెచ్ఎంసీ అధికారుల నిర్వహణ లోపం కారణంగానే పార్కుల్లో ఉన్న పరికరాలు పూర్తిగా పాడైపోయాయి. అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరికరాలు మార్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

- జూపల్లి సత్యనారాయణరావు, కార్పొరేటర్, కూకట్‌పల్లి

ఓపెన్‌జిమ్ పరికరాలు మారుస్తాం

నల్లచెరువులో ఉన్న ఒపెన్‌జిమ్ పరికరాలు చాలా వరకు దెబ్బతిన్నాయి. పార్కులో దెబ్బతిన్న జిమ్ పరికరాలు తీసివేస్తాం. వాటి స్థానంలో వీలైనంత త్వరగా కొత్త పరికరాలను ఏర్పాటు చేస్తాం..

- గోవర్ధన్, ఈఈ కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ

అదృశ్యమైన చిన్నారులు.. తల్లిదండ్రుల చెంతకు



చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

హైదర్‌నగర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో గురువారం అదృశ్యమైన ఇద్దరు చిన్నారులను కేపీహెచ్‌బీ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4లో నివాసం ఉండే ఆనంద్‌నాయక్, చిట్టిబాయి దంపతుల కుమారులు గణేష్‌నాయక్ (13), రాకేష్‌నాయక్(10)లు గురువారం ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమయ్యారు. తల్లిఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. 4వఫేజ్ సమీపంలోని హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్‌కు వెళ్లి ట్రైన్ ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేపట్టి కాచిగూడ రైల్వేస్టేషన్ లో పిల్లలను గుర్తించారు. గణేష్, రాకేష్‌లను కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్లకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. 24గంటల్లో పిల్లల ఆచూకీ గుర్తించి తమకు అప్పగించిన కేపీహెచ్‌బీ పోలీసులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.



కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మారెడ్డి

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోలి పద్మారెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మారెడ్డి నాయకత్వంలో పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందడి డివిజన్ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. డివిజన్ అభివృద్ధిలో తనకంటూ మంచి పేరు సంపాదించిన మందడి శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల పట్టివేత



గంజాయితో పట్టుబడిన సాయికుమార్, నాని

బాలానగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. చింతల్ డివిజన్ వాజ్‌పాయ్‌నగర్‌లో నివాసముండే బొల్లారం సాయికుమార్(19), ధీరకొండ నాని (18) స్టూడెంట్, ఎట్టజాన్ ముగ్గురు స్నేహితులు. ఈజీ మనీ కోసం గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు. మహారాష్ట్ర పార్లీ ప్రాంతానికి వెళ్లి ఓ వ్యక్తి ద్వారా 680 గ్రాముల గంజాయిని కొనుగోలు చేశారు. దానిని చింతల్‌కు తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించేందుకు సిద్ధపడ్డారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద గంజాయి విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు సాయికుమార్, నానిలను పట్టుకుని వారి వద్ద నుంచి గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని వారిని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. స్నేహితుడు ఎట్ట జాన్ పరారీలో ఉన్నాడని అతడి కోసం గాలిసున్నామని, గతంలో ఓ కేసులో జాన్‌పై పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదయ్యిందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన 680 గ్రా గంజాయి విలువ రూ. 23800, రెండు సెల్‌ఫోన్‌ల విలువరూ. 20.000 ఉంటుందని పోలీసులు వివరించారు.



ప్రోమో రన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న రమేష్

పేదలకు వైద్యసేవల కోసం 5కే, 10కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ఆకార్ ఆశా ఫౌండేషన్‌కు విరాళాల కోసం ఈనెల 20న 5కే, 10కే రన్ నిర్వహిస్తున్నట్లు ఇగ్నైట్ విద్యాసంస్థల ఛైర్మన్ రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్తంగా మియాపూర్‌లోని మెట్రోస్టేషన్ గ్రౌండ్స్‌లో 5కే, 10కే ప్రోమో రన్ నిర్వహించారు. అందరికీ విద్య, వైద్యం అందిచాలన్నదే తమ లక్ష్యమన్నారు. అధిక సంఖ్యలో రన్నర్స్ పాల్గొని తమకు తోచిన విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్.. నిలువుటద్దం నాగరాజు మృతి



యడ్ల నాగరాజు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నిలువుటద్దం యడ్ల నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. గత 40 ఏళ్లుగా జర్నలిస్ట్‌గా పనిచేస్తూ కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలకు సుపరిచితుడయ్యాడు. ఆంధ్రజ్యోతి, జెమినీ టీవీ వంటి వాటిల్లో పనిచేసి ఆ తర్వాత నిలువుటద్దం పేపర్ స్థాపించి రాజకీయ వార్తలు రాస్తూ వచ్చాడు. నెలరోజులుగా లివర్ సమస్యతో బాధపడుతున్న ఆయన కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. నాగరాజు మృతిపై ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు నిజాంపేట్‌లోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బీహెచ్ఈఎల్ వాసికి కేంబ్రిడ్జి యూనివర్సిటీ గుర్తింపు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తూ, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ బీహెచ్ఈఎల్ కాలనీకి చెందిన రాజమహంతి శేషగిరి రావుకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.



కూకట్‌పల్లి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



శ్రీశ్రీనగర్‌లో జరిగిన పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తదితరులు



స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

ఘనంగా హనుమాన్ విజయ యాత్ర

ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

అన్నప్రసాద వితరణలు

వాడవాడలా విజయోత్సవ ర్యాలీలు

కూకట్‌పల్లి నియోకవర్గ పరిధిలో శనివారం హనుమాన్ విజయయాత్రను ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భజరంగ దళ్, విశ్వహిందూ పరిషత్, యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విజయయాత్రను నిర్వహించారు. భక్తులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి, దిల్‌కుశ్‌నగర్‌ల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, శ్రవన్‌కుమార్ పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి, కూకట్‌పల్లి జోన్ బృందం)



బాలాజీనగర్‌లో ఆంజనేయునికి ఆకుపూజ



బాలానగర్‌లో హనుమాన్ యాత్రను ప్రారంభిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు



బేగంపేట ఆంజనేయ ఆలయంలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్



ఓల్డుబోయినపల్లి హనుమాన్ విజయయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్‌తో భక్తులు

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

● విజయోత్సవ ర్యాలీ ఊరేగింపులో వేలాదిగా తరలి వచ్చిన భక్తులు


గంగారం ఆంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


వివేకానందనగర్ బాగ్‌అమీర్‌లోని బాలాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి


చందానగర్‌లో హనుమాన్ శోభాయాత్ర

మియాపూర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ విజయోత్సవ ర్యాలీని మియాపూర్ డివిజన్‌లో శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మియాపూర్ గ్రామం, ప్రశాంత్‌నగర్, శ్రీధర్మపురిక్షేత్రం, మక్తామహబూబ్‌పేట, హెచ్ఎంటీ స్వర్ణపురి, హఫీజ్‌పేట, మదీనగూడతో పాటు పలు ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. హఫీజ్‌పేట సాయినగర్‌లో అంజనేయస్వామి ఆలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, బోయిన మహేష్‌యాదవ్, రఘునాథ్‌యాదవ్, లక్ష్మణ్‌గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో..

హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లోని హనుమాన్ ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు క్యూకట్టారు. ఈ సందర్భంగా ఆలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. బాగ్ అమీర్‌లోని శ్రీబాలాంజనేయస్వామి, సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. ఎన్టీఆర్‌నగర్‌లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో సీనియర్‌నాయకుడు జిల్లా గణేష్‌నేత, ఎల్లమ్మబండ ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ దొడ్లవెంకటేష్‌గౌడ్, వివేకానందనగర్ బాగ్‌అమీర్ బాలాంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ రోజాదేవి దంపతులు, వెంకటేశ్వరనగర్ మంజునాథ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, సంజీవరెడ్డి హనుమాన్‌కు పూజలు చేశారు.

చందానగర్‌లో..

హనుమాన్ శోభయాత్రను డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని పురవీధుల్లో ఊరేగిస్తూయాత్ర కొనసాగింది. వేమన రెడ్డికాలనీ రామాలయం, గంగారం హనుమాన్ దేవాలయం, హుడాకాలనీ ఫేజ్-1 అంజనేయస్వామి,పాపిరెడ్డికాలనీ హనుమాన్ ఆలయాల్లో వేడుకలను జరుపుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, విశ్వేశ్వరయ్యకాలనీ, వేమన రెడ్డికాలనీ, కెఎస్ఆర్ కాలనీలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.


ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వెంకటేష్‌గౌడ్


వివేకానందనగర్ బాగ్‌అమీర్ బాలాంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ రోజాదేవి దంపతులు


గోపన్‌పల్లితండాలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి


హుడాకాలనీలో శోభాయాత్రలో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలిలో..

శేరిలింగంపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండువలా జరిగింది. లింగంపల్లి, గోపీనగర్, ఆదిత్యానగర్, మసీదుబండ, శ్రీరాంనగర్, కొండాపూర్, గచ్చిబౌలి, హఫీజ్‌పేట ప్రేమ్‌నగర్, నల్లగండ్ల తదితర ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో ఈ వేడుకలు జరిగాయి. శ్రీరాంనగర్ వేడుకల్లో కార్పొరేటర్ శేక్ హమీద్‌పటేల్ పాల్గొన్నారు. లింగంపల్లి, తారానగర్‌లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు.

రాయదుర్గంలో..

గచ్చిబౌలి డివిజన్‌లోని ఆయా కాలనీల్లో హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపన్‌పల్లి తండాలోని హనుమాన్ ఆలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్వామివారికి పూజలు చేశారు.

భెల్‌కాలనీలో..

మేళ తాళాలు..మంగళవాయిద్యాలు.. శ్రీ రామనామస్మరణలు.. జై హనుమాన్ నినాదాలతో అంజనేయ శోభాయాత్ర వైభవంగా జరిగింది. సాయంత్రం కాలనీలో నిర్వహించిన శోభా యాత్రలో డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఆల్విన్‌కాలనీ ఎన్టీఆర్‌నగర్‌లో హనుమాన్ పూజల్లో జిల్లా గణేష్‌నేత


విశ్వేశ్వరయ్య కాలనీలో పూజల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి


గోపీనగర్ హనుమాన్ శోభాయాత్రలో రవికుమార్ యాదవ్


వివేకానందనగర్ మంజునాథ ఆలయంలో అన్నప్రసాద వితరణ గావిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాత్‌రావు, సంజీవరెడ్డి


పంచవాద్యం వాయిస్తున్న కేరళ కళాకారులు


భెల్‌కాలనీలో హనుమాన్ ర్యాలీ

బీహెచ్ఈఎల్ వాసికి కేంబ్రిడ్జి యూనివర్సిటీ గుర్తింపు


గౌరవ డాక్టరేట్‌ను అందుకుంటున్న శేషగిరి రావు

భెల్‌కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తూ, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన వివిధ సామాజిక సేవాకార్యక్రమాలకు గుర్తింపుగా కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ బీహెచ్ఈఎల్ కాలనీకి చెందిన రాజమహంతి శేషగిరి రావుకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. తెలంగాణ శిష్టకరణం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవాకార్యక్రమాలను అభినందిస్తూ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఆర్.శేషగిరిరావుకు డాక్టరేట్‌ను అందచేశారు. బీహెచ్ఈఎల్ శివారు ప్రాంతాల్లో 25 ఏళ్ల స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ మరోపక్క బీహెచ్ఈఎల్ పరిశ్రమలో ఉత్పత్తి లక్ష్యసాధనలో కార్మికులకు సహాయం అందిస్తున్నారు. శనివారం ఢిల్లీలో యూనివర్సిటీ నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ చంద్ర బిశ్వాస్, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ రాహుల్ రాయ్, ప్రొఫెసర్ పాలేవర్, డాక్టర్ తిరుపేష్ పాండే తదితరుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను అందచేశారు. కాగా బీహెచ్ఈఎల్ వాసి పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు అధికారులు, కార్మికులు, కాలనీవాసులు అభినందనలు తెలియచేశారు.

పౌర్ణమి సందర్భంగా అమ్మవార్లకు విశేష పూజలు


పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన భ్రమరాంభికాదేవి

చందానగర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): భక్తిబావం క్రమశిక్షణ జీవితానికి నిదర్శనం అని శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీ గణపతి ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ అన్నారు. లక్ష్మీగణపతి ఆలయంలో పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భ్రమరాంభికాదేవికి హోమం, పంచామృతాభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు ఉన్నారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ జగద్రక్షక శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప ఆలయంలోని మాతకు ప్రత్యేక పూజలు చేశారు. హోమం, పంచామృతాభిషేకాలు, అర్చనలు అనంతరం అమ్మవారికి పుష్పాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. చందానగర్ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని భవానీమాత ఆలయంలో పూజలు చేశారు.

లింగంపల్లి ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తిచేయాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ఆర్‌ఓబీ వద్ద జరుగుతున్న రూ. 4 కోట్ల వరద నీటి కాలువ, బాక్స్ కల్వర్టు పనులు తుది దశలో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ అన్నారు. పనులు ప్రారంభమై ఏడాది పూర్తికావస్తున్నా ఇంకా పూర్తికాకపోవడం పట్ల అధికారులపై అసంతృప్తిని వ్యక్తంచేశారు. తుది దశలో ఉన్న పనులు త్వరిత గతిన పూర్తిచేసి పాత ముంబయి రహదారిని వాడుకలోకి తీసుకురావాలని సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జరగాల్సిన పనులను ఎలా చేయాలనే అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, 15 రోజుల్లో మిగిలిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలి పోయిన పనుల వల్ల నిత్యం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, సర్కిల్ డీఈ, ఆనంద్, ఈఈ ప్రసాద్, ఏఈ బాస్కర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఎల్లయ్య, సందీప్‌రెడ్డి, నరేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అదృశ్యమైన చిన్నారులు తల్లిదండ్రుల చెంతకు


చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

హైదర్‌నగర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో గురువారం అదృశ్యమైన ఇద్దరు చిన్నారులను కేపీహెచ్‌బీ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4లో నివాసం ఉండే ఆనంద్‌నాయక్, చిట్టిబాయి దంపతుల కుమారులు గణేష్‌నాయక్ (13), రాకేష్‌నాయక్(10)లు గురువారం ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమయ్యారు. తల్లిఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. 4వఫేజ్ సమీపంలోని హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్‌కు వెళ్లి ట్రైన్ ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేపట్టి కాచిగూడ రైల్వేస్టేషన్ లో పిల్లలను గుర్తించారు. గణేష్, రాకేష్‌లను కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్లకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. 24గంటల్లో పిల్లల ఆచూకీ గుర్తించి తమకు అప్పగించిన కేపీహెచ్‌బీ పోలీసులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

కుక్కల స్వైర విహారం

● భయాందోళనకు గురవుతున్న వాహన దారులు

మియాపూర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్, మదీనగూడ, హెచ్ఎంటీ స్వర్ణపురి, మక్తామహబూబ్‌పేట, డాక్టర్ రెడ్డీస్ ఎన్‌క్లేవ్, టీకే ఎన్‌క్లేవ్, ఎంఏనగర్, హఫీజ్‌పేట, మదీనగూడ తదితర ప్రాంతాల్లో చికెన్ సెంటర్ల దగ్గర, వీధుల్లో, కాలనీలోని ఖాళీ ప్రాంతాల్లో కుక్కలు నివాసం ఏర్పరుచుకుంటున్నాయి. వాటికి చికెన్ సెంటర్ల యజమానులు చికెన్ వ్యర్థాలను వేసి పెంచుతున్నారు. దీంతో రోడ్డుకు అడ్డంగా ఉండి వాహన దారులను ఇబ్బంది కలిగిస్తున్నాయి. అటుగా వస్తున్న వాహనాలపై గుంపులు గుంపులుగా ఎగబడటంతో వాహన దారులు అదుపు తప్పి కింద పడి గాయాల పాలవుతున్నారు. ఈ మధ్యకాలంలో బైక్‌లకు కుక్కలు అడ్డురావడంతో ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. చిన్న పిల్లలు ఏదైనా దుకాణానికి వెళ్లి బిస్కెట్లు, టిఫిన్స్ తీసుకుని వచ్చే సమయంలో వారి వెనుక పడడంతో చిన్నారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. జేపీఎన్‌నగర్ ప్రధాన రహదారి, మియాపూర్ ఐడీఏ బొల్లారం రహదారి నుంచి మక్తా చెరువు కట్ట రహదారి వద్ద వాహన దారులను, బాటసార్లు, విద్యార్థులు అటు నుంచి వెళ్లడానికి భయమేస్తోందని కాలనీ వాసులు మొరపెట్టుకుంటున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించి కుక్కల బెడదనుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.


రోడ్డుపై కుక్కల గుంపు

బోరుబావి పనులు ప్రారంభం



మొదలైన బోరుబావి వద్ద పనులు

గచ్చిబౌలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సౌకర్యంలేక సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈనెల 9న 'ఆంధ్రజ్యోతి'లో 'బోరుబావిని బాగు చేయరూ..' కథనానికి స్పందించిన జిల్లా డీఎంహెచ్‌ఓ వేంకటేశ్వర రావు స్పందించి అందుకు కావలసిన నిధులు సుమారు రూ.60 వేలు మంజూరయినట్లు తెలిసింది. ఆ నిధులు కూడా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం బోరు బావిని బాగు చేసే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే బోరు బావిని బోరునుంచి పైకి తీయాలా, రిపేరా.. లేక కొత్త మోటారును బిగించాలా అనే అంశంపై ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిమగ్నమయ్యారని తెలిసింది.

వరదనీటి కాలువ పనుల పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మియాపూర్ హైటెన్షన్‌లైన్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుండి సుభాష్‌చంద్రబోస్‌నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించబోయే వరదనీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టే ప్రాంతాలను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురికాకుండా వరదనీటి కాలువ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. పనులు జరిగే సమయంలో అధికారులు పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఈ సంతోస్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ నవీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాతవస్తువులు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం


ఇంటిలోని పాతవస్తువులను శానిటేషన్ వింగ్‌కు అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ శానిటేషన్ వింగ్ అవసరం లేని పాతవస్తువులు సేకరించే కార్యక్రమాన్ని శనివారం శిల్ప బృందావన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనవంతుగా పాతబట్టలు, సామాన్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పాతవస్తువుల సేకరణకు అందరు సహకరించి ఇంట్లో నిరూపయోగంగా ఉన్న వస్తువులను అందించాలన్నారు. ఈ వస్తువులు అనంతరం పేదవారికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌నాయక్, పోశెట్టిగౌడ్, ఎస్ఆర్‌పీ నాగేశ్వర్‌నాయక్, ఎస్ఎఫ్ఎ మల్లేశ్, వెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల పట్టివేత

బాలానగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. చింతల్ డివిజన్ వాజ్‌పాయ్‌నగర్‌లో నివాసముండే బొల్లారం సాయికుమార్(19), ధీరకొండ నాని (18) స్టూడెంట్, ఎట్టజాన్ ముగ్గురు స్నేహితులు. ఈజీ మనీ కోసం గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు. మహారాష్ట్ర పార్లీ ప్రాంతానికి వెళ్లి ఓ వ్యక్తి ద్వారా 680 గ్రాముల గంజాయిని కొనుగోలు చేశారు. దానిని చింతల్‌కు తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించేందుకు సిద్ధపడ్డారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద గంజాయి విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు సాయికుమార్, నానిలను పట్టుకుని వారి వద్ద నుంచి గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. స్నేహితుడు ఎట్ట జాన్ పరారీలో ఉన్నాడని అతడి కోసం గాలిసున్నామని, గతంలో ఓ కేసులో జాన్‌పై పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదయ్యిందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన 680 గ్రా గంజాయి విలువ రూ. 23800, రెండు సెల్‌ఫోన్‌ల విలువరూ. 20.000 ఉంటుందని పోలీసులు వివరించారు.

గంజాయితో పట్టుబడిన సాయికుమార్, నాని →





30వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

9వ రోజు కొనసాగిన ' జైబాపూ- జైభీమ్' అభియాన్

నిజాంపేట్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'జైబాపూ- జైభీమ్- జైసంవిధాన్ అభియాన్' కార్యక్రమం శనివారంతో 9వ రోజుకు చేరింది. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాలు మేరకు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ వెళ్లి మన దేశం, రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేశారు. కార్పొరేషన్ పరిధిలోని 27, 28, 29, 30 డివిజన్‌ల్లో పాదయాత్ర చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు కడియాల ఇందిర, జ్యోతి, జీవన్‌రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గంగాధర్, సత్య, శ్రీనివాసరావు, అంజద్, మల్లికార్జున్, సాయినాథ్, హర్యానాయక్, నారాయణరెడ్డి, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ శ్రీరాములయ్య

నందవనం పార్కును కాపాడండి

● కమిషనర్‌కు ప్రగతినగర్ డివిజన్‌వాసుల వినతి

నిజాంపేట్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్ 4వ డివిజన్‌లోని డాక్టర్స్ కాలనీలోని నందవనం పబ్లిక్ పార్కులో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సాబేరు అలీకి డివిజన్ వాసుల వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ శ్రీరాములయ్య, స్వాతి మాట్లాడుతూ.. డాక్టర్స్ కాలనీ, నందనవనం పార్కుకు ఇప్పటి వరకు బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. బోర్డును ఏర్పాటు చేస్తే కమ్యూనిటీ ఆస్తిగా ప్రజలు గుర్తించడానికి వీలవుతుందన్నారు. పార్కులోని మొక్కలు, చెట్లు పచ్చగా ఉండడానికి, ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి క్రమం తప్పకుండా నీటిని సరఫరా చేయించాలని కోరారు. పార్కు ప్రహరీకి మరమ్మతులు చేసి రంగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, ముఖేష్, శ్రీనివాస్, చందా శ్రీనివాస్, కృష్ణమూర్తి ఉన్నారు.


ప్రమాదకరంగా మూలమలుపు

మూలమలుపు.. ప్రమాదాలకు పిలుపు!

గాజులరామారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాజులరామారం నుంచి మహాదేవపురం వెళ్లే ప్రధాన రోడ్డులో శ్రీరామ్‌నగర్, ద్వారకానగర్ వద్ద మూలమలుపు వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలను యూటర్న్ చేసుకునేందుకు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును వెడల్పు చేసి, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.


పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

అణగారిన వర్గాల విద్యా ప్రదాత పూలే

జీడిమెట్ల ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సమాజంలో అణగారిన వర్గాలకు విద్యనందించిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ నాయకుడు ఉమామహేష్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి జగద్గిరిగుట్ట శ్రీనివాస్‌నగర్‌లో పులే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని తన భార్య సావిత్రిబాయిపూలే సహాయంతో ఎంతో మందికి విద్యనందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసురత్నం, వి.శ్రీనివాస్, ప్రవీణ్, రాములు, సహదేవరెడ్డి, బాబు, సదానంద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జై హనుమాన్!

● వాడవాడలా వీరాంజనేయ విజయయాత్ర

నిజాంపేట్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వాడవాడలా శనివారం వీరాంజనేయ విజయ యాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో వీధులన్నీ మార్మోగాయి. భజరంగ దళ్, విశ్వహిందూ పరిషత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో హనుమాన్ భక్తులు, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఆలయాల వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. హనుమాన్ విజయయాత్ర నేపథ్యంలో దుండిగల్, పేట్‌బషీరాబాద్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, సూరారం, బాచుపల్లి ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


నిజాంపేట్ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పూజల్లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


కొంపల్లి హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న భక్తురాలు


దేవేందర్‌నగర్‌లో కాషాయి జెండా పట్టుకొని జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తున్న హనుమాన్ ఆలయ పూజారి పరమేశ్వర్


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్


ఆలయంలో హారతి తీసుకుంటున్న బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి


జగద్గిరిగుట్టలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయయాత్రలో పాల్గొన్న నాయకులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, దివాకర్ తదితరులు

అందవిహీనంగా ఆక్సిజన్ పార్కు

● నిర్వహణను పట్టించుకోని అధికారులు
● చోరీకి గురైన బొమ్మలు

గాజులరామారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు అంద విహీనంగా తయారైంది. గాజులరామారం డివిజన్‌లోని ఆక్సిజన్ పార్కు ప్రారంభించిన నాటి నుంచి అధికారులు సరిగా పట్టించుకోక పోవడంతో పార్కులో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బొమ్మలు దొంగల పాలయ్యాయి. పార్కు ప్రధాన ద్వారంపై వేసిన బొమ్మల రంగులు వెలిసి కళావిహీనంగా మారాయి. అలాగే, పిల్లలు ఆడుకునే వస్తువులు కూడా మాయం కావడంతో ఉదయం సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే చిన్న పిల్లలకు ఆడుకునే వస్తువులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కు అభివృద్ధికి కృషి చేయాలని గాజులరామారం వాసులు కోరుతున్నాం.


పార్కు ప్రధాన ద్వారంపై రంగులు వెలిసిపోయిన బొమ్మలు


ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం సూరారం కాలనీకి చెందిన లక్ష్మీ నర్సింహ కుటుంబానికి సీఎం సహాయ నిధి ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలతా సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్. - (కుత్బుల్లాపూర్, ఆంధ్రజ్యోతి)

రైల్వేలైన్లు, రోడ్డు పనులు పూర్తి చేయించండి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రైల్వే లైన్లు.. రోడ్లు పనులను పూర్తి చేయించాలని మేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లతో శనివారం ఈటలను ఆయన నివాసంలో కలిశారు. అనంతరం నియోజవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు. అల్లాపూర్‌లోని యూసుఫ్‌నగర్ శ్మశానవాటిక నుంచి గాయత్రీనగర్ వరకు రైల్వే అండర్‌పాస్ లైన్, మూసాపేట నుంచి రాజీవ్‌గాంధీనగర్ వరకు లింకురోడ్ల పునరుద్ధరణ, గూడ్స్‌షెడ్ రోడ్డు నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ వరకు రైల్వే అండర్‌పాస్‌తో పాటు డ్రైనేజీలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. దానికి ఎంపీ ఈటల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణరావు, ముద్దం నరసింహయాదవ్, పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీకార్పొరేటర్‌లు బాబురావు, తూము శ్రవణ్, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దిన్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ ఈటెలను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు

ద్విచక్ర వాహనం ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం అనంతవరానికి చెందిన బట్టిప్రోలు షణ్ముఖ్‌నాథ్ (20) మైసమ్మగూడలోని మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ, అదే ప్రాంతంలోని మహాలక్ష్మి బాలుర వసతి గృహంలో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి వసతి గృహం నుంచి తన స్నేహితులు కోటిరెడ్డి, పవన్‌లతో కలిసి చర్మాస్ రోడ్డు వైపు నడుచుకుంటూ వెళ్తున్నారు. మార్గం మధ్యలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు షణ్ముఖ్‌నాథ్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్నేహితులు అతడిని ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


షణ్ముఖ్‌నాథ్ (ఫైల్)

చేసిన పనికి డబ్బు చెల్లించలేదని.. అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 12 ఆంధ్రజ్యోతి): తాము చేసిన పనికి డబ్బులు చెల్లించడం లేదని అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై బాధితులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ సీఐ తెలిపిన వివరాలు ప్రకారం.. కుత్బుల్లాపూర్ షార్ట్‌లైట్ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న ఎంఎస్ విజన్ ప్రాపర్టీ మేనేజింగ్ సర్వీస్ నిర్వాహకులు ఏసు బాబు 2022లో దుండిగల్ గండిమైసమ్మలోని అరుంధతి ఆస్పత్రిలో హౌస్ కీపింగ్ పని చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, చేసిన పనికి డబ్బులు చెల్లిస్తూ వచ్చిన ఆసుపత్రి యాజమాన్యం.. ఇటీవల బిల్లులు బకాయి పెట్టడం ప్రారంభించింది. మొత్తం రూ. 50 లక్షలు ఎంఎస్ విజన్ ప్రాపర్టీ నిర్వాహకులకు చెల్లించాల్సి ఉండగా, అందులో రూ. 30 లక్షలను ఆసుపత్రి యాజమాన్యం చెల్లించింది. మిగతా డబ్బులు తర్వాత చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా వాయిదాలు వేస్తోంది. దీంతో విసుగు చెందిన ఎంఎస్ విజన్ ప్రాపర్టీ నిర్వాహకులు ఏసు బాబు, పేట్‌బషీ రాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరుంధతి ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమైన చిన్నారులు తల్లిదండ్రుల చెంతకు

హైదర్‌నగర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో గురువారం అదృశ్యమైన ఇద్దరు చిన్నారులను కేపీహెచ్‌బీ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-4లో నివాసం ఉండే ఆనంద్‌నాయక్, చిట్టిబాయి దంపతుల కుమారులు గణేష్‌నాయక్ (13), రాకేష్‌నాయక్(10)లు గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వారి కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో తల్లి కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అన్నదమ్ములిద్దరూ 4వఫేజ్ సమీపంలోని హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్‌కు వెళ్లి రైలు ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేపట్టి కాచిగూడ రైల్వేస్టేషన్ లో పిల్లలను గుర్తించారు. గణేష్, రాకేష్‌లను కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్లకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. 24గంటల్లో పిల్లల ఆచూకీ గుర్తించి తమకు అప్పగించిన కేపీహెచ్‌బీ పోలీసులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.


చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు



ప్రోమో రన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న రమేష్

పేదలకు వైద్యసేవల కోసం 5కే, 10కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న ఆకార్ ఆశా ఫౌండేషన్‌కు విరాళాల కోసం ఈనెల 20న 5కే, 10కే రన్ నిర్వహిస్తున్నట్లు ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఇగ్నైట్ విద్యాసంస్థలు, అవంతిక కన్‌స్ట్రక్షన్స్ సంయుక్తంగా మియాపూర్‌లోని మెట్రోస్టేషన్ గ్రౌండ్స్‌లో 5కే, 10కే ప్రోమో రన్ నిర్వహించారు. అందరికీ విద్య, వైద్యం అందిచాలన్నదే తమ లక్ష్యమన్నారు. అధిక సంఖ్యలో రన్నర్స్ పాల్గొని తమకు తోచిన విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి పట్టివేత

● పరారీలో మరో యువకుడు

బాలానగర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. చింతల్ డివిజన్ వాజ్‌పాయ్‌నగర్‌లో నివాసముండే బొల్లారం సాయికుమార్(19), ధీరకొండ నాని (18) విద్యార్థి, ఎట్టజాన్ ముగ్గురూ స్నేహితులు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. మహారాష్ట్ర పార్లీ ప్రాంతానికి వెళ్లి ఓ వ్యక్తి ద్వారా 680 గ్రాముల గంజాయిని కొనుగోలు చేశారు. దానిని చింతల్‌కు తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేశారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద ఆ గంజాయి ప్యాకెట్లను విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు సాయికుమార్, నానిలను పట్టుకున్నారు. గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. స్నేహితుడు ఎట్ట జాన్ పరారీలో ఉన్నాడని అతడి కోసం గాలిసున్నామని, గతంలో ఓ కేసులో జాన్‌పై పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో కేసు నమోదైందని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 23, 800, సెల్‌ఫోన్ల విలువరూ. 20 వేలు ఉంటుందని పోలీసులు వివరించారు.


గంజాయితో పట్టుబడిన సాయికుమార్, నాని

ప్రొటెక్షన్ భళా..

● దుమ్ము, దొంగతనాల నుంచి రక్షణ
● స్కార్ఫ్‌పై మక్కువ చూపుతున్న యువత

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల స్కార్ఫ్(చేతి రుమాలు)లు ధరించడం ఎక్కువగా చూస్తున్నాం. ప్రారంభంలో యువతులు వీటిపై మక్కువ చూపే వారు. ప్రస్తుతం యువకులు, పెద్దలు కూడా ఉపయోగిస్తున్నారు. ఇలాంటి వాటిని వాడటం వల్ల ఉపయోగాలు ఏమిటి? మంచి కోసం వాడుతున్నారా.. చెడు కోసమా? అనే సందేహాలు రావడం సహజం. ఎక్కువ మంది శరీర రక్షణ కోసం ఉపయోగిస్తుండగా... మరికొందరు దుండగుల బారి నుంచి రక్షించుకునేందుకు ఉపయోగిస్తున్నారు.

మంచి కోసం...

మహిళలు ఉపయోగించే స్కార్ఫ్‌లు ఫ్యాషన్ కోసమే కాదు.. ఎన్నో ఉపయోగాలున్నాయి. చలికాలంలో చలి నుంచి రక్షణ కోసం కట్టుకుంటారు. విపరీతమైన చలి గాలులు వీచిన సమయంలో ఉన్ని స్కార్ఫ్‌లను చెవులు, మెడల, ముఖాన్ని కన్పించకుండా కట్టుకుంటే వెచ్చగా ఉంటుంది. ఎండా కాలంలో మనం ఎండలో ప్రయాణించేటప్పుడు ఎండతో పాటు దుమ్ము, దూళి నుంచి రక్షణకు ఉపయోగించవచ్చు. ముక్కు, కళ్లు, నోటి ద్వారా దుమ్ము, వాహనాల పొగ లోపలికి వెళ్లకుండా శ్వాస కోశ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయి. పల్చని కాటన్, సిల్క్ స్కార్ఫ్‌లు ఎండాకాలంలో సూర్య కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా నిరోధిస్తాయి. తల వెంట్రుకలు జిడ్డుగా మారకుండా, దుమ్ము పడకుండా కాపాడతాయి.

దొంగల నుంచి రక్షణ కోసం

ఇటీవల చైన్ స్నాచింగ్‌లు నగరంలో పెరిగిపోతున్నాయి. మహిళలు, యువతులు, ఉద్యోగాలకు, కళాశాలలకు వెళ్లేందుకు బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఇంటి నుంచి బస్టాండ్‌కు, అక్కడి నుంచి పని చేసే ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆ సమయంలో మెడలోని బంగారు గొలుసులు, పుస్తెలతాడులను బైక్‌లపై దొంగలు వచ్చి తెంచుకొనిపోవడం జరుగుతుంది. దొంగల నుంచి తప్పించుకు నేందుకు స్కార్ఫ్‌లు వాడుతున్నారు. ముక్కు, ముఖం, వీపు భాగం పూర్తిగా వస్త్రంతో కప్పడం వల్ల నగల దోపిడీకి అవకాశంలేదు. అందుకే ప్రస్తుతం విద్యార్థులు, మహిళలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

వివిధ రంగులు.. డిజైన్లలో

ఏది ఏమైనా స్కార్ఫ్‌లు సంస్కృతికి ఫ్యాషన్‌గా.. ప్రొటెక్షన్‌గానూ నిలుస్తుండడంతో చాలా మంది స్వాగతిస్తున్నారు. చిన్న చిన్న దుకాణాల నుంచి పెద్ద పెద్ద వ్యాపార సముదాయల వరకు రకరకాల రంగులు, డిజైన్లలో వీటి విక్రయిస్తున్నారు. యువకులకు కూడా ప్రత్యేకంగా స్కార్ఫ్‌లు వస్తున్నాయి. స్కార్ఫ్‌ల ధరలు పేద, మధ్య తరగతి, ధనిక అందరికీ అందుబాటులో ఉన్నాయి. రూ.100ల నుంచి మొదలుకుని రూ.500 వరకు ధరలు పలుకుతుండడం విశేషం.







పాతవస్తువులు సేకరించే కార్యక్రమానికి శ్రీకారం

హైదర్‌నగర్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ శానిటేషన్ వింగ్ అవసరం లేని పాతవస్తువులు సేకరించే కార్యక్రమాన్ని శనివారం శిల్ప బృందావన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనవంతుగా పాతబట్టలు, సామాన్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పాతవస్తువుల సేకరణకు అందరు సహకరించి ఇంట్లో నిరూపయోగంగా ఉన్న వస్తువులను అందించాలన్నారు. ఈ వస్తువులు అనంతరం పేదవారికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట్‌నాయక్, పోశెట్టిగౌడ్, ఎస్ఆర్‌పీ నాగేశ్వర్‌నాయక్, ఎస్ఎఫ్ఏ మల్లేశ్, వెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.